క్లుప్తంగా

ఎమ్మెల్యేను కలిసిన బీదర్ బీఆర్ఎస్ నాయకులు



ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని సన్మానించి పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

నారాయణఖేడ్: కర్ణాటకలోని బీదర్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఆయనను కలిసిన వారిలో నాయకులు మహేశ్వర్‌రెడ్డి, విఠల్, గులాం అలీ, సునీల్ కుమార్, జమాల్ ఖాద్రీ, రంగారెడ్డి, సంగమేష్ చిద్రి, సచిన్, అశోక్ తదితరులు ఉన్నారు.

ప్రహరీ నిర్మాణ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి

హత్నూర(సంగారెడ్డి): దౌల్తాబాద్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులను రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్సింలు, బీఆర్ఎస్ యువత మండల అధ్యక్షుడు కిషోర్, పట్టణ అధ్యక్షుడు అజ్మత్ అలీ, నాయకులు సతీష్, శ్రీకాంత్, ఇబ్రహీం, వీరేందర్, నాయకులు అధికారులు, ఎస్సై లక్ష్మారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

జాతరకు చకచకా ఏర్పాట్లు



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్ప

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం శ్రీనివాస్‌నగర్‌లోని మందుమూల మల్లన్న దేవాలయంలో 4 నుంచి 6వరకు జరిగే మల్లన్నస్వామి కల్యాణం, జాతర ఏర్పాట్లను బుధవారం కార్పొరేటర్ పుష్ప పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయక మిటీ అధ్యక్షుడు యాదయ్య, భిక్షపతి, గోపాలకృష్ణ, లక్ష్మీనారాయణ, జంగయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. బీరప్ప దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన మల్లన్నస్వామి ఆలయ ప్రాంగణంలో బీరప్ప దేవాలయ నిర్మాణానికి కార్పొరేటర్ పుష్ప శంకుస్థాపన చేశారు.

ఉపాధి కల్పనే లక్ష్యం

వట్‌పల్లి(అందోల్): మహిళలు ఆర్థికంగా రాణించాలనే లక్ష్యంతో ఎస్‌బీసీ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు జాగృతి రాష్ట్ర కార్యదర్శి భిక్షపతి అన్నారు. మర్వెల్లి గ్రామంలో న్యాక్ ఆధ్వర్యంలో టైలరింగ్‌లో ఉచిత శిక్షణ పొందిన మహిళలకు బుధవారం కుట్టు మిషన్లు, ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళ సాధికారత సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ యాదయ్య, రాము, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి



మాట్లాడుతున్న బాపు మల్‌శెట్టి

నారాయణఖేడ్: వైఎస్సార్ తెలంగాణ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతానికి కృషి చేస్తానని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాపు మల్ శెట్టి తెలిపారు. నూతన జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా నారాయణఖేడ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో అమలైన పథకాలు బడుగు, బలహీనవర్గాలకు బరోసాగా నిలిచాయన్నారు. తండ్రి బాటలో వైఎస్ షర్మిల పయనిస్తూ అలాంటి పథకాలను తెలంగాణలో అమలు చేయాలనే లక్ష్యంతో రాష్ట్రంలో పార్టీని స్థాపించారన్నారు. నాయకులు గోవింద్ యాదవ్, కొంగరి మల్లారెడ్డి, శిరోమణి, రామన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిరసన



పటాన్‌చెరు టౌన్: నిరసన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

జహీరాబాద్ టౌన్: కనీస వేతనాలు కోరుతూ అంగన్‌వాడీలు సీడీపీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అంగన్‌వాడీలకు సీఐటీయూ నాయకులు సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేశం మాట్లాడుతూ అంగన్‌వాడీల కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, 5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి మహిపాల్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు శోభ, విజయలక్ష్మి, గౌరమ్మ, పాల్గొన్నారు.

నారాయణఖేడ్: ఖేడ్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట వివిధ సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

హత్నూర(సంగారెడ్డి): తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ వర్కర్లు సమ్మెకు పూనుకోవడంతో బుధవారం మూతపడ్డాయి. అంగన్‌వాడీ టీచర్లు, ఆయమ్మలు జోగిపేట ప్రాజెక్టు ఎదుట ధర్నాకు తరలి వెళ్లారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని జిల్లా నాయకురాలు మంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జోగిపేట(అందోల్): అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించి, కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాజయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా జోగిపేట ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పలుమార్లు వినతి పత్రాలు సమర్పించిన పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు మంగమ్మా, ప్రాజెక్టు అధ్యక్షురాలు ఇందిర, నాయకురాలు అరుణ, శేకమ్మా, భూమమ్మ, జయమ్మ, బాలమణి, స్వరూప, యాదమ్మ, శోభ లలిత, పార్వతీ, సిద్దేశ్వరి, వందన, ఆయాలు స్వప్న, లక్ష్మి, అనిత, మానెమ్మ పాల్గొన్నారు.



జహీరాబాద్ టౌన్: మాట్లాడుతున్న మల్లేశం

పటాన్‌చెరు టౌన్: ఐసీడీఎస్ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, కోశాధికారి నర్సింహారెడ్డిలు ఆరోపించారు. అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా పటాన్‌చెరులోని శ్రామిక భవన్ నుంచి సీడీపీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రూప, కల్పన, రాధిక, శమదేవి, సరళ, ఇందిరా, నాగలక్ష్మి, బాలమణి, అనిత, రాణి, ప్రమీల టీచర్లు, హెల్పర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నారాయణఖేడ్: ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు



జోగిపేట(అందోల్): దర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

మైనింగ్ పనులను వెంటనే నిలిపేయాలి

జీజేపీ రాష్ట్ర మాజీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోదావరి



నిరసనకు మద్దతు తెలుపుతున్న గోదావరి అంజిరెడ్డి

పటాన్‌చెరు టౌన్: కేఎస్ఆర్ మైనింగ్ క్రషర్ పనులు వెంటనే నిలిపేయాలని బీజేపీ రాష్ట్ర మాజీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోదావరి అంజిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పటాన్‌చెరు మండల పరిధిలోని లక్డారంలో గ్రామస్తులు, యువకులు నిర్వహిస్తున్న నిరసన దీక్షకు ఆమె మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మైనింగ్ క్రషర్ ఏర్పాటు చేయడం వల్ల పంటలు సరిగా పండటం లేదన్నారు. క్రషర్లు తిరిగే వాహనాల వల్ల వెలువడే దుమ్ముతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. వెంటనే క్రషర్ పనులు రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, సత్యనారయణ, మల్లారెడ్డి, రామచద్రారెడ్డి, చంద్రశేఖర్, రవీంద్ర, నర్సింలు, ప్రభు, రాజు, వీరేశం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల కష్టాలు పట్టని బీఆర్ఎస్ ప్రభుత్వం



మాట్లాడుతున్న జన్‌వాడే సంగప్ప

నారాయణఖేడ్: బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల కష్టాలను పట్టించుకోవడం లేదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్‌వాడే సంగప్ప విమర్శించారు. బసవేశ్వర చౌక్‌లో మంగళవారం రాత్రి కార్నర్ మీటింగ్ ముగింపుసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా పేదల నోట్లో మట్టికొడుతున్నారన్నారు. నియోజకవర్గంలో రోడ్లన్నీ అధ్వాన్నస్థితిలో ఉన్నా పట్టించుకోవడంలేదన్నారు. జిల్లా ఇన్‌చార్జి జయశ్రీ,, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి రవికుమార్‌గౌడ్, ఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, కో-కన్వీనర్ మారుతిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పత్తిరి రామకృష్ణ పాల్గొన్నారు.

మల్లికార్జున ఆలయ నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజ చేస్తున్న చైర్మన్ మల్లయ్య ఆలయ పూజారులు

జోగిపేట(అందోల్): జోగిపేటలో రూ.70 లక్షలతో మల్లికార్జున ఆలయ నిర్మాణా పనులను చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ జి.మల్లయ్య తెలిపారు. బుధవారం మల్లన్న కాలనీలో ఆలయ పునఃర్నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పట్టణ పురోహితులు రమణశర్మ, ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అందరి సహకారంతో ఆలయ నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పైతర సాయికుమార్, మునిపల్లి జెడ్పీటీసీ సభ్యురాలు మీనాక్షి సాయికుమార్, గౌరె కాపర్ల సంఘం అధ్యక్షుడు గూడెం నాగరాజ్, అందోల్ నియోజకవర్గ కురుమ సంఘం ఉపాధ్యక్షుడు గొర్లకాడి మల్లేశం, సభ్యులు నాగరాజు, శివ శంకర్, లక్ష్మణ్, శ్రీశైలం, జోగినాథ్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

పెంచిన వంటగ్యాస్ ధరలు తగ్గించాలి

నారాయణఖేడ్: పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆనంద్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వంటగ్యాస్ ధర అధికంగా ఉండగా తాజా పెంపుతో పేదలకు భారంగా పరిణమించిందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చమురు, నిత్యావసర సరుకులతో పాటు అన్నీ ధరలు పెరిగాయన్నారు.

సంక్షేమమే లక్ష్యం

ఘురామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రజా సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇన్‌చార్జి రామకృష్ణ అన్నారు. రామచంద్రాపురం పట్టణంలో మంగళవారం రాత్రి ప్రజాగోష, బీజేపీ భరోసాలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ రామకృష్ణ, అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలం చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసి మోర్చా ప్రధాన కార్యదర్శి గడిల శ్రీకాంత్ గౌడ్, అమీన్ పూర్ కౌన్సిలర్ ఎడ్ల రమేష్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి



దిష్టి బొమ్మ దహనం చేస్తున్ననాయకులు

జహీరాబాద్ టౌన్: విద్యార్థుల మృతికి కారణమవుతున్న కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు రమేశ్ డిమాండ్ చేశారు. చైతన్య కళాశాల విద్యార్థి సాత్విక్ ఆత్మహత్య చేసుకొవడాన్ని నిరసిస్తూ బుధవారం కళాశాల దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైతన్య, నారాయణ వంటి కార్పొరేట్ కళాశాలల్లో వేధింపులు పెరుగుతున్నాయన్నారు. మల్లేశ్, హరీశ్, చంద్రవర్ధన్, అతిక్ తదితరులు పాల్గొన్నారు.

కిచ్చన్నపల్లిలో లక్ష్మీవేంకటేశ్వర స్వామి కల్యాణం

జోగిపేట(అందోల్): కిచన్నపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కల్యాణం బుధవారం ఆలయ ఆవరణలో అర్చకులు లక్ష్మణ చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. మాజీ ఏఎంసీ చైర్మన్ డీబీ నాగభూషణం, మాజీ ఆత్మకమిటీ చైర్మన్ జోగిరెడ్డి, వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, గాజుల రవి కుమార్, శంకర్ రావు పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికే దళితబంధు

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



ఆటోను అందిస్తున్న ఎమ్మెల్యే

జిన్నారం(పటాన్‌చెరు): దళితుల అభ్యున్నతికే సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అనంతారం నివాసి రామగుల్ల పుష్పమ్మకు మంజూరైన ఆటోను బుధవారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బచ్చుగూడెం, కొడకంచి, అనంతారం గ్రామాలను ఎంపిక చేసి 100 మంది లబ్ధిదారులకు వివిధ యూనిట్లను అందజేశారు. దళితులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కుమార్ గౌడ్, ఎంపీడీఓ చంద్రశేఖర్, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, మండల అధ్యక్షుడు షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



జహీరాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

జహీరాబాద్ టౌన్: ప్రీతి ఆత్మహత్య కారకులను కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జహీరాబాద్ అధ్యక్షురాలు శ్వేత డిమాండ్ చేశారు. ఐద్వా ఆధ్వర్యంలో బుధవారం కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవడంలేదన్నారు. తరచూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నా నిందితులకు కఠినమైన శిక్ష విధించకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు లలిత, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన జన సమితి ఆధ్వర్యంలో నిరసన

ప్రీతి మృతికి సంబంధం ఉన్న వారిని శిక్షించాలని కోరుతూ గిరిజన జన సమితి ఆధ్వర్యంలో విద్యార్థులు పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. గిరిజన జన సమితి అధ్యక్షుడు వినోద్‌నాయక్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీ పట్టణంలోని పలు ప్రాంతాల గుండా కొనసాగింది. ఈ కార్యక్రమంలో జుబేర్, ఆకాష్, శంకర్ మహరాజ్, శివనాయక్, శంకర్‌నాయక్, హరినాయక్‌లు పాల్గొన్నారు.

'రాష్ట్రంలో రాక్షస పాలన'

హత్నూర(సంగారెడ్డి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాక్షస పాలన కొనసాగిస్తున్నాయని కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జగదీశ్వరరావు, గాలి అనిల్ కుమార్‌లు పేర్కొన్నారు. బుధవారం హత్నూర మండలం కాసాల గ్రామంలో జోడో అభియాన్ కార్యక్రమంలో పాల్గొనే ముందు దౌల్తాబాద్ పట్టణంలోని అంబేడ్కర్, మాజీ దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాసాల గ్రామంలో హథ్‌సే హాథ్ జోడో అభియాన్ ప్రారంభించి కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ హథ్ సే హాథ్ జోడో అభియాన్ సమన్వయకర్త, పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి, భూపతి రెడ్డి, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, రవీందర్ రెడ్డి, నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్, మాజీ జెడ్పీటీసీ పల్లె జయశ్రీ, వెల్దుర్తి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రిజ్వాన్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి హకీమ్, ఫిషర్మెన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మల్లేశ్, సత్యం, వివిధ మండలాల అధ్యక్షులు కిష్టయ్య, నర్సింహా రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రియాజ్, ఉపాధ్యక్షుడు సందీప్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాము, ప్రధాన కార్యదర్శి తలారి ప్రసాద్, ఎన్ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ మనీదీప్, హత్నూర మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణ, ధన్ సింగ్, ఎల్లమ్మ గుడ, చింతల్ చెరువు ఎంపీటీసీ మల్లమ్మ కుమార్, అంబటి భాస్కర్, మసాయిపేట్ ఎంపీటీసీ కృష్ణా రెడ్డి, పల్పనూర్ సర్పంచ్ కవితఆంజనేయులు, నర్సాపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి కొలని మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిపై దాడి అప్రజాస్వామికం



మాట్లాడుతున్న డాక్టర్ సంజీవరెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): రేవంత్ రెడ్డిపై దాడి అప్రజాస్వామికమని బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాత్ సేహాత్‌జోడో యాత్రకు వస్తున్న ఆదరణ చూసే దాడులకు పాల్పడుతున్నారన్నారు.

ఓర్వలేకే దాడులు

నారాయణఖేడ్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాదయాత్రకు ప్రజలనుంచి లభిస్తున్న స్పందనను చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి ఆరోపించారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. దాడిని తీవ్రంగా ఖండించారు. రేవంత్‌రెడ్డిపై గుడ్లతో దాడి చేసిన దుండగులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భోజిరెడ్డి, నారాయణజాదవ్, రాజు, కృష్ణ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం ప్రారంభం



కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న వైద్యులు

జహీరాబాద్ టౌన్: ఖాసీంపూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం సర్పంచ్ మమత శిబిరాన్ని ప్రారంభించారు. ఈ నెల 14 వరకు వైద్య శిబిరం కొనసాగుతుందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రాములు, ఉప సర్పంచ్ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి దినేషులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): గంగ్వార్ గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని క్వాలిటీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ హైమావతి బుధవారం సందర్శించారు. ఇప్పటి వరకు ఎంత మందికి కంటి పరీక్షలు నిర్వహించారు? అందులో ఎంత మందికి అద్దాలు పంపిణీ చేశారు? తదితర వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు కంటి అద్దాలను వైద్యులు, గ్రామ పెద్దలు నిరంజన్‌రెడ్డి తదితరులు పంపిణీ చేశారు.

సంక్షిప్త వార్తలు

◆ **ప్రారంభమైన ఉత్సవాలు**

నారాయణఖేడ్: ఖేడ్ మండలం జుజాల్‌పూర్ శివారులో సయ్యద్ గట్టుమౌలాలీ గంధాల ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు గంధాలు, ఖవ్వాలీ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

◆ **అంత్యక్రియలకు ఆర్థిక సాయం**

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఐడీఏ బస్తీకి చెందిన రమేశ్ గౌడ్(32) బుధవారం ప్రమాదవ శాత్తు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మున్సిపల్ యువత నాయకులు వీ.ప్రవీణ్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వీవీఆర్ ఫౌండేషన్ నుంచి మృతుని అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో శారద, సుజాత, నవీన్ రెడ్డి, విక్కీ, కృపాకర్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

◆ **స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు ఆహ్వానం**

సంగారెడ్డి టౌన్: వికలాంగులకు స్వయం ఉపాధి పథకాలను ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా సంక్షేమ అధికారి పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులకు జీవనోపాధి కల్పించాలనే ఉద్దేశంతో స్వయం ఉపాధితో సాధరణ జీవనాన్ని గడపాలని ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లాకు మొత్తం 38 యూనిట్లు, బ్యాంకు లింకేజీ లేకుండా రూ.50వేల ఆర్థిక సాయానికి 35యూనిట్లు, బ్యాంకు లింకు రుణాలు మూడు యూనిట్లు కేటాయించినట్టు చెప్పారు. ఈ నెల 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి కోరారు.

◆ **గ్రామాల్లో కనీస సౌకర్యాలు కరువు**

కంది(సంగారెడ్డి): గ్రామాల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నర్సిములు ఆరోపించారు. బుధవారం కంది మండల పరిధిలోని ఎర్దనూర్‌లో సీపీఎం నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ గ్రామంలో మురికి కాలువలు లేకపోవడంతో ఎక్కడికక్కడే మురికినీరు నిలుస్తుందన్నారు. దీంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం అమలుకు కోట్లరూపాయలు ఖర్చు చేసినా అన్ని గ్రామాలకు నీరు అందని దుస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు శంకరయ్య, శేఖర్, నర్సిములు, రమేష్, గణేష్, సతీస్ తదితరులు పాల్గొన్నారు.

◆ **ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ఎస్టీయూ టీఎస్ ముందుందని జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్ అన్నారు. బుధవారం హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి భుజంగరావును గెలిపించాలని కోరుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో భుజంగరావు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూటీఎస్ మండల అధ్యక్షుడు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి పండరి తదితరులు పాల్గొన్నారు.

◆ **రహదారులతోనే గ్రామాల అభివృద్ధి**

నారాయణఖేడ్: రహదారులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఖేడ్ ఎంపీపీ కర్ర చాందీబాయి, జెడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్ తెలిపారు. నారాయణఖేడ్ మండలం ర్యాకల్‌లో ఉపాధి హామీ పథకం కింద రూ.10లక్షలతో నిర్మించనున్న సీసీ రహదారులకు సర్పంచ్ పట్లోళ్ళ సుజాతతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో సీసీ రహదారులు, మురుగు కాల్వలు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు తగిన ప్రాధాన్యతనిస్తోందన్నారు. బీఆర్ఎస్ నాయకులు రమేష్ చౌహాన్, రవీందర్ నాయక్, అంజయ్య, రాజేశ్వర్, సాయాగౌడ్, పండరి, సంగమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ **కురుమ సంఘం ఉపాధ్యక్షుడిగా నాగభూషణం**

రాయికోడ్(అందోల్): అందోల్ నియోజక వర్గ కురుమ సంఘం ఉపాధ్యక్షుడిగా శంశోద్దీన్‌పూర్ గ్రామానికి చెందిన నాగభూషణం నియమితులైనట్లు కురుమ సంఘం జిల్లా నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు శ్రీకాంత్, చంద్రశేఖర్ రెడ్డిలు నాగభూషణంను శాలువా కప్పి పూలమాల వేసి సన్మానించారు. కురుమల సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన జిల్లా సంఘం నాయకులు పుష్పనగేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

◆ **రాక్‌వూల్ ఎన్నికల్లో సీఐటీయూ విజయం**



కోహీర్(జహీరాబాద్): రాక్‌వూల్ కర్మాగారం కార్మిక సంఘం ఎన్నికల్లో సీఐటీయూ చారిత్రాత్మక విజయం సాధించింది. ఎన్నికలకు ముందే హెచ్ఎంఎస్, బీఎంఎస్‌లు చేతులు ఎత్తేయడంతో సీఐటీయూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. దీంతో సీఐటీయూ, కార్మిక సంఘం నాయకులు సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు, రాక్‌వూల్ కర్మాగారం యూనియన్ అధ్యక్షుడు బీరం మల్లేశం మాట్లాడుతూ ఈ గెలుపు కార్మికుల ఐక్యతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాంచెందర్, జిల్లా సహ కార్యదర్శి మైపాల్, నాయకులు శివరామరావు, నర్సింహారెడ్డి, మహేంద్ర అండ్ మహేంద్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, ఫిరమల్ కర్మాగారం అధ్యక్షుడు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ **మాదిగలకు మోసం చేస్తున్న బీజేపీ**

కోహీర్(జహీరాబాద్): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపట్ల బీజేపీ నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివకుమార్ మాదిగ ఆరోపించారు. బుధవారం ఆయన మండలంలోని చింతల్‌ఘాట్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద రెండో రోజు మాదిగల సంగ్రామ యాత్ర ప్రారంభించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించారు. అధికారంలోకొచ్చిన వందరోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని మ్యానిఫెస్టోలో పెట్టిన బీజేపీ ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. అబ్రహం మాదిగ,వెంకటేశ్, నాయకులు జయరాజ్, అలిగే రాజు పాల్గొన్నారు.